చల్లపల్లిలో మాతో చిన్నప్పుడు ఆడుకున్న విశ్వనాథ్ వాళ్ళ అమ్మగారు "సుందరమ్మ" గారు భలే మాటకారి, ఆవిడ మనస్సు చాలా మంచిది. వాళ్ళు మాకు దూరపు బంధువులు కూడా అవటం వల్ల ఆవిడని మా అమ్మ వాళ్ళు "సుందరమ్మత్తయ్య" అని పిలిచేవాళ్ళు. ఆవిడ మా ఇంటికి వచ్చిందంటే సందడే సందడి. ఆవిడకి తత్వాలు కూడ వచ్చు, బాగా పాడేవారు. ఆవిడ సంగతి తెలిసిన మా మేనమామ వాళ్ళు ఆవిడని కొంచెం ఉబ్బేసి ఈ తత్వాలు అవీ పాడించుకునేవాళ్ళు. అందులో నాకు గుర్తు ఉన్నంత మటుకు ఇక్కడ రాయటానికి ప్రయత్నించాను. ఇక చదువుకోండి.

చిల్లర రాళ్ళకు మ్రొక్కుచునుంటే
చిత్తము చెడేనురా ఒరే ఒరే     // చి //
చిత్తములోనీ చిన్మయ జ్యోతిని
చూచుచుండుటా సరే సరే     // చి //
నీళ్ళలో మునిగి గొణుగుచునుంటే
నిలకడ చెడునురా ఒరే ఒరే     // చి //
నీళ్ళలోనుండే నిర్మలజ్యోతిని
చూచుచుండుటా సరే సరే     // చి //
భూములు అడవులు తిరుగుచునుంటే
బుద్ధులు చెడునురా ఒరే ఒరే     // చి //
బుద్ధిలోయుండే పున్నమచంద్రుని
చూచుచుండుటా సరే సరే     // చి //



PDF created with pdfFactory trial version www.pdffactory.com